

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం 01 సెప్టెంబరు 2021 | సంపుటి : 03 | సంచిక :28 | పేజీలు : 4 | వెల : రూ 3-00







## చారిత్రాత్మక ఘట్టం..

### ఒకేసారి ముగ్గురు మహిళా జడ్జిల ప్రమాణం

న్యూఢిల్లీ: లింగ సమానత్వానికి ఇదో చారిత్రక ఉదాహరణ. ఇవాళ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఒకేసారి ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రాత్మకం. మొత్తం 9 మంది సుప్రీం జడ్జిలుగా ఇవాళ ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. మహిళా జడ్జీలుగా ప్రమాణం చేసినవారిలో జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ బెలా ఎం త్రివేదిలు ఉన్నారు. ఈ ముగ్గురి చేరికతో సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తుల సంఖ్య నాలుగుకు చేరింది. సుప్రీంకోర్టులో మొత్తం 33 మంది జడ్జీలు ఉన్నారు. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు చరిత్రలో మహిళా జడ్జీలుగా 11 మంది పని చేశారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ హిమా కోహ్లీకి సుప్రీంకోర్టు జడ్జీగా పదోన్నతి కల్పించారు. 2006లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఏడాది పర్మనెంట్ జడ్జి అయ్యారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. సుప్రీంకోర్టులో ఆమె న్యాయమూర్తిగా



2024, సెప్టెంబర్ 2 వరకు ఉంటారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఈఎస్ వెంకటరామయ్య కుమార్తె జస్టిస్ బీవీ నాగర్నత. కర్నాటక హైకోర్టు సీజేగా ఉన్న ఆమె.. అన్నీ అనుకూలిస్తే 2027లో భారత తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ ఆమె బాధ్యతలు స్వీకరించినా.. కేవలం 36 రోజులు మాత్రమే ఆ విధుల్లో కొనసాగే అవకాశం ఉంది. గుజరాత్ హైకోర్టుకు చెందిన జస్టిస్ బెలా ఎం త్రివేది.. సుప్రీంకోర్టు జడ్జిగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. 2011లో రాజస్థాన్ హైకోర్టు అడిషనల్ జడ్జిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. 2016లో ఆమె మళ్లీ గుజరాత్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2003 నుంచి 2006 వరకు గుజరాత్ ప్రభుత్వానికి న్యాయ కార్యదర్శిగా చేశారు. 2025, జూన్ 10 వరకు జస్టిస్ బెలా త్రివేది సుప్రీం జడ్జీగా ఉంటారు.

## ఆఫ్ఘనిస్థాన్‌పై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన మోదీ



న్యూఢిల్లీ : ఆఫ్ఘనిస్థాన్ విషయంలో తక్షణమే చేపట్టవలసిన చర్యలపై దృష్టి పెట్టాలని అత్యున్నత స్థాయి అధికారులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశించారు. ఆఫ్ఘనిస్థాన్ సంక్షోభం గురించి కొద్ది రోజులుగా ప్రతి నిత్యం సమావేశాలు నిర్వహిస్తున్నవారితో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. విశ్వసనీయ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం, ఆఫ్ఘనిస్థాన్ విషయంలో భారత్ తక్షణం చేపట్టవలసిన చర్యలను గుర్తించాలని సుబ్రహ్మణ్యం జైశంకర్, అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులను మోదీ ఆదేశించారు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులు, ఆఫ్ఘన్లు, మైనారిటీలను భారత దేశానికి సురక్షితంగా తీసుకొచ్చే బాధ్యతలను ఈ బృందానికి అప్పగించారు. భారత దేశంపై ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేందుకు ఆఫ్ఘనిస్థాన్ గడ్డను ఉపయోగించుకోకుండా చూడాలని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌లో క్షేత్ర స్థాయి పరిస్థితులను, అంతర్జాతీయ స్పందనలను కూడా ఈ బృందం పర్యవేక్షిస్తోంది. ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని కూడా పరిశీలిస్తోంది. భారత దేశం అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఓ తీర్మానాన్ని ఆమోదించారు. ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదంతో పోరాడటం చాలా ముఖ్యమని ఈ తీర్మానం ద్వారా సభ్య దేశాలు పునరుద్ఘాటించాయి. తాలిబన్లు ఇచ్చిన హామీలను కూడా ప్రస్తావించాయి. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఇతర దేశాలకు వెళ్ళాలనుకునేవారిని అనుమతించాలని తాలిబన్లను కోరాయి. మానవతావాదులు ఆఫ్ఘనిస్థాన్‌ను సందర్శించేందుకు అనుమతి ఇవ్వాలని కోరాయి. మహిళలు, బాలలతో సహా అందరికీ మానవ హక్కులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాయి. ఇతర దేశాలను బెదిరించేందుకు ఆఫ్ఘనిస్థాన్ గడ్డను ఉపయోగించుకోకూడదని డిమాండ్ చేశాయి. ఉగ్రవాదులకు ఆఫ్ఘన్‌లో ఆశ్రయం ఇవ్వరాదని స్పష్టం చేశాయి.

## సుప్రీంకోర్టు జడ్జీలుగా 9 మంది ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ: సుప్రీం కోర్టులో మంగళవారం ఉదయం అపూర్వ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒక్కరోజే తొమ్మిది మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల 9 మందిని సుప్రీంకోర్టు జడ్జీలుగా కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు చరిత్రలో 9 మంది జడ్జీలుగా ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. ఈ అపూర్వ వేడుకకు సుప్రీంకోర్టు అదనపు భవన ఆవరణంలోని ఆడిటోరియం వేదికయింది. సీజేఐ ఎన్‌వీ రమణ వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేయాలని సీజేఐ నిర్ణయించారు. జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ నాగరత్న, జస్టిస్ రవికుమార్, జస్టిస్ సుందరేశ్, జస్టిస్ మాధుర్య త్రివేది, జస్టిస్ శ్రీనర్సింహ తదితరులు ప్రమాణం చేస్తున్నారు. ఈ కొత్త జడ్జిలు బాధ్యతలు స్వీకరించడంతో సుప్రీంలో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య సీజేఐతో కలిపితే 33కు చేరుతుంది.

## నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు: ఏపీ హైకోర్టు




అమరావతి: కర్నూలులో మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. క్యాబినెట్ మంత్రులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని.. పార్టీలుగా చేసి అందరికీ నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. కాగా పిటిషనర్ వాదనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. క్యాబినెట్ మంత్రులకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్లు అన్ని కలిపి వింటామన్న హైకోర్టు.. కోర్టు ఇచ్చే తుది తీర్పునకు అనుగుణంగానే కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కాగా తదుపరి విచారణ 5 వారాలకు వాయిదా వేసింది.

## పేపర్లలోనే.. ఉత్తరాంధ్ర అభివృద్ధి: ప్రణవ్ గోపాల్




విజయవాడ: వైసీపీ ప్రభుత్వం చెబుతున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి.. పేపర్లకే పరిమితమైందని.. ఇది ప్రజలు కూడా గమనిస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన రోజు నుంచి.. ఇప్పటిదాకా ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం వేదికగా పారిశ్రామిక సదస్సులు నిర్వహించి.. విశాఖ పేరును విశ్వవ్యాప్తం చేసింది.. చంద్రబాబు ఒక్కరే అని గుర్తు చేశారు. చంద్రబాబు గారు రికార్డులు మాయం చేశారని వైసీపీ నేతలు చెబుతున్నారని.. దమ్ముంటే ఇప్పుడు నిరూపించడంటూ సవాల్ విసిరారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానులకు ప్రజల మద్దతు ఉందా.. లేదా అనే దానిపై ప్రజా రిఫరెండంకు వైసీపీ సిద్ధమా.. అని ప్రశ్నించారు. విశాఖలో ఫ్యాక్షన్ కల్చర్ వస్తుందని విజయమ్మను ఓడించారని.. వారి భయమే ఇప్పుడు నిజమైందని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం ఢిల్లీ వెళ్తున్నామని చెప్పుకొంటున్న సీఎం జగన్.. అక్కడ పెద్దలకు పాదపూజ చేస్తున్నారని ఎద్దేవాచేశారు. అయినా ఫలితం లేదన్నారు. మంత్రి పదవి కోసం గుడివాడ అమర్.. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. విశాఖలో జరిగిన భూదందాలపై సిట్ వేసి ఎందుకు బయటపెట్టలేకపోయారని.. అక్రమార్కులతో బేరం కుదుర్చుకున్నారా.. అని దుయ్యబట్టారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టుల విషయంలో వైసీపీ క్విడ్ ప్రోకోపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్.. హోదాను దేనికి తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు.. వైసీపీకి లేదని చెప్పారు. చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి.. గుడివాడ అమర్‌కు లేదన్నారు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. హుద్‌హుద్ తుఫాను సమయంలో చంద్రబాబు సాహసంతో చేసిన అభివృద్ధికి.. విశాఖలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన గుర్తుచేశారు.

### డీఎస్పీ నిజాయితీగా పనిచేయట్లేదు: వరదరాజులరెడ్డి

కడప: ప్రొద్దుటూరు డీఎస్పీ నిజాయితీగా పనిచేయట్లేదని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. మంగళవారం 9 ఏళ్ల బాలుడి హత్యకేసు మిస్టరీ, పోలీసుల తీరుపై వరదరాజులరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజుపాలెం మండలం వెంగళాయపల్లెలో బాలుడి హత్య కేసులో పోలీసుల విచారణ సరిగా లేదన్నారు. పోలీసులు రాజకీయ వత్తిళ్లకు, డబ్బుకు తలొగ్గి కేసుకు సబంధం

లేని దస్తగిరిని అరెస్టు చేశారని వరదరాజులరెడ్డి మండిపడ్డారు. ప్రొద్దుటూరులో పోలీసుల అవినీతి కార్యకలాపాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అధికార పార్టీ నేతలు ఎలా చెబితే అలా పోలీసులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు అధికారుల అవినీతిపై డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నానని చెప్పారు. పోలీసులు ప్రొద్దుటూరులో దుర్మార్గంగా వ్యహరిస్తున్నారని దుయ్యబట్టారు. వెంగళాయపల్లె బాలుడు తనీష్ రెడ్డి హత్య కేసులో అసలైన దోషులను పట్టుకోవాలని వరదరాజులరెడ్డి డిమాండ్ చేశారు.

## ఏపీలో కొత్తగా 1,115 కరోనా కేసులు..

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 52,319 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,115మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి19 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య




13,857 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 1,265 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19లక్షల 85 వేల 566 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం14,693యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,66,29,314 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి: లోకేష్

రాజమండ్రి: సీఎం గాలి జగన్ నిర్వాసితులను మోసం చేశారని టీడీపీ నేత నారా లోకేష్ మండిపడ్డారు. అందరికీ ముద్దులు పెట్టి సీఎం అయ్యాడన్నారు. తప్పులు ప్రశ్నిస్తే జైలులో పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో జగన్ ఉన్నాడని చెప్పారు. వరద సహాయం 2500 ఇవ్వలేని సీఎం పది లక్షలు ఎలా ఇస్తాడని ఆయన ప్రశ్నించారు. వైసీపీ కుక్కల్ని ప్రశ్నిస్తున్నా సీబీఐ విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తండ్రి విగ్రహాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నాడని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల కోసం ఇచ్చిన 4 వేల కోట్లు తినేశాడని ఆరోపించారు.



## సీఎం జగన్ రెండు రోజుల కడప జిల్లా పర్యటన



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేపు (బుధవారం), ఎల్లుండి(గురువారం) వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి కడప బయలుదేరనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు ఇడుపులపాయ చేరుకుని పార్టీ నాయకులతో మాట్లాడి, వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌లో రాత్రికి బస చేస్తారు. గురువారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఇడుపుల పాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్ధనల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొని నివాళులు అర్పించనున్నారు. ఆ తర్వాత పార్టీ నాయకులతో సీఎం జగన్ భేటీ అవుతారు. అదే రోజు ఉదయం 11.30 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి 12.45 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఏపీ మరో రికార్డు

అమరావతి: వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సొంతం చేసుకుంది. వ్యాక్సినేషన్‌లో మూడు కోట్ల డోసుల మైలురాయిని తాజాగా అధిగమించి రికార్డు సృష్టించింది. ఆరుకోట్ల జనాభాలో సగం మందికి పైగా వ్యాక్సినేషన్ వేసిన రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని డోసులు వస్తే రాబోయే రెండు నెలల్లోనే మొత్తం వ్యాక్సినేషన్ పూర్తి చేస్తామని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థల సహకారంతో ఏపీలో శరవేగంగా వ్యాక్సినేషన్ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. నేటి స్పెషల్ డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 8.50 లక్షల మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తంగా 3,00,87,377 మందికి వ్యాక్సిన్ వేశారని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలిడోసును 2,16,64,834 మంది వేసుకోగా.. రెండు డోసులు వేసుకున్నవారు 84,22,543 మందిగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు.



# సంపాదకీయం

బుధవారం 01 సెప్టెంబరు 2021

## కాంగ్రెస్ లో అసమ్మతి సెగ

వందేళ్లకు పైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి కొత్తేమీ కాదు. దేశవ్యాప్తంగా అనేక కులాలు, మతాలు, ప్రాంతాలకు ప్రాతినిథ్యం వహించే ఈ పార్టీలో అసమ్మతి, అసంతప్తి సహజంగానే అనివార్యం. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా కుమ్ములాటలకు తక్కువేమీ కాదు. రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలోనూ ఉంటాయి. పరిస్థితి సాఫీగా ఉన్నా కొన్నిసార్లు అధిష్టానమే అసమ్మతిని రాజేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పంజాబ్ లో ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్, యువ నాయకుడు నవజ్యోతి సింగ్ వర్గాల మధ్య రాజీ కుదిర్చిన సంగతి తెలిసిందే. బలమైన నాయకుడైన అమరీందర్ పై అధిష్టానమే సిద్ధూను ప్రయోగించినట్లు ఢిల్లీ రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉంది.ఏడేళ్లుగా అధికారానికి దూరంగా ఉంటున్నప్పటికీ జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు యథాతథంగా కొనసాగుతున్నాయి. సంస్థాగత పదవులన్నీ ఒక ప్రాంత నాయకులే చేజిక్కించుకుంటున్నారన్న వాదనను ఉత్తర, పశ్చిమ భారతానికి చెందిన కొంతమంది నేతలు వినిపిస్తున్నారు. ఇందుకు వారు కొన్ని ఉదాహరణలను కూడా చూపెడుతున్నారు. తాజాగా రాజ్యసభలో పార్టీ విప్ గా కర్ణాటకకు చెందిన నసీర్ హస్సేన్ ను నియమించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అదే రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత మల్లిఖార్జున ఖర్గే రాజ్యసభలో పార్టీ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఇది ప్రతిపక్ష నాయకుడి హోదా ఉంటుంది. పార్లమెంటు ఎన్నికల్లో ఈ దళితనేత గుల్బర్గా నియోజకవర్గం నుంచి పరాజయం పాలయ్యారు. అయి నప్పటికీ ఆయనను అధిష్టానం అనుగ్రహించింది. ఇదే రాష్ట్రానికి చెందిన మరో నేత, మేధావిగా పేరుగాంచిన జైరాం రమేష్ పార్టీ ఉప నేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా మళ్లీ కర్ణాటకకు చెందిన నసీర్ కు పదవి కట్టబెట్టడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ నేతగా పశ్చిమ బెంగాల్ కు చెందిన అధీర్ రంజన్ చౌధరి (బెర్హంపూర్ ఎంపీ), ఉప నేతగా గౌరవ్ గొగొయి (కలియాబార్ ఎంపీ) ఉన్నారు. గౌరవ్ గొగొయి అస్సాం మాజీ ముఖ్యమంత్రి దివంగత తరుణ్ గొగొయి కుమారుడు. చీఫ్ విప్ గా కె. సురేష్ (కేరళ, మావెలికర ఎంపీ), విప్ గా మాణికం ఠాగూర్ (తమిళనాడు, విరుదునగర్ ఎంపీ) ఉన్నారు. ఠాగూర్ ఇప్పటికే తెలంగాణ పార్టీ రాష్ట్ర ఇన్ ఛార్జిగా ఉన్నారు, కీలకమైన పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా కె.సి.వేణుగోపాల్, ప్రధాన సలహాదారుగా మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం చక్రం తిప్పుతున్నారు. ఇద్దరూ తమిళనాడు నేతలేనని అసమ్మతి నాయకులు గుర్తు చేస్తున్నారు. వేణుగోపాల్ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇలా సంస్థాగత పదవులన్నీ దక్షిణాదికే దక్కుతున్నాయని ఉత్తరాది, పశ్చిమ నాయకులకు మొండిచేయి ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో తమిళనాడు, కేరళల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించిన మాట వాస్తవమే. అందుకే ఆ రాష్టానికి చెందిన నేతలకు పదవులుకట్టబెట్టడంలో తప్పేమీ లేదు. కానీ కర్ణాటకలో పార్టీ పరాజయం పాలైంది. స్వయంగా ప్రస్తుతం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడైన మల్లిఖార్జున ఖర్గే గుల్బర్గా నుంచి ఓడిపోయారు. అయినప్పటికీ ఆయనకు పార్టీ పెద్దపీట వేసిందని అసమ్మతి నాయకులు గుర్తు చేస్తున్నారు. ఉత్తర, పశ్చిమ భారతాల్లో పార్టీక్షేత్రస్థాయిలో బలంగా లేని మాట వాస్తవమే. అయినప్పటికీ ఈ ప్రాంత నాయకులకు కనీసం సంస్థాగత పదవుల్లో అయినా ప్రాధాన్యం ఇస్తే పార్టీ కోసం ఉత్సాహంగా పని చేయడానికి అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. లేనట్లయితే పార్టీ మరింతగా బలహీనపడే ప్రమాదమందని ఆ ప్రాంత నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాదనను తోసిపుచ్చడం కష్టమే.

# వైసీపీ ఎమ్మెల్యేల ఫ్రస్ట్రేషన్



విజయవాడ, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)వైసీపీ అధికారంలో ఉంది. ఎంచక్కా మరో రెండున్నరేళ్ల పాటు అధికారం కూడా చేతిలో ఉంది. హ్యాపీగా దాన్ని అనుభవించాల్సిన ఎమ్మెల్యేలు ఎందుకు తరచూ ఫ్రస్టేషన్ కి గురి అవుతున్నారు అన్నదే ఇక్కడ ప్రశ్న. ఏ ఎమ్మెల్యేను కదిపినా కూడా తెగ చికాకు పడుతున్నారు. జనాల్లోకి రావడానికి కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు. క్యాడర్ ని కలిసేందుకు కూడా అసలు ఇష్టపడడంలేదు. ఇలా ఎందుకు జరుగుతోంది. వారు ఎందుకు హ్యాపీ మూడ్ లో లేరు అంటే దానికి సవాలక్ష కారణాలే ఉన్నాయి. తరచి చూస్తే వారు ఎందుకొచ్చిన పదవి మాకు అని తెగ బాధపడుతున్నారుట.చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు తమ ఫ్రస్టేషన్ని ఎక్కడా దాచుకోవడంలేదు. ఓపెన్ గానే వారు చెప్పేస్తున్నారు. తాము చాలా టెన్షన్లలో ఉన్నామని, తమను ఇబ్బంది పెట్టవద్దని అటు క్యాడర్ తో పాటు ఇటు అధికారులకు కూడా పదే పదే చెబుతున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అయితే మమ్మల్ని విలన్లను చేయదలచుకున్నారా అంటూ అధికారులు అవాక్కు అయ్యే బాంబు లాంటి మాటలనే వాడేశారు. ఎమ్మెల్యే అంటే ఏమనుకుంటున్నారు మీరు అంటూ నిప్పులే చెరిగారు. తాజాగా జరిగిన కార్పొరేషన్ మీటింగులో ఆయన ఇంజనీరింగ్ అధికారుల మీద ఒక్క లెక్కన గుస్సా అయ్యారు. తాము చెప్పిన పనులు ఎందుకు చేయడంలేదు, ఎమ్మెల్యేలు అంటే మరీ అంత చులకనా అంటూ మండిపడ్డారు కూడా. మీరు పనులు చేయరు, జనాల వద్ద మాత్రం మమ్మల్ని విలన్లుగా చేస్తారంటూ ఆవేశంతో ఊగిపోయారు కూడా.కోలగట్ల అని కాదు కానీ వైసీపీ ఎమ్మెల్యేలు అందరిదీ దాదాపుగా ఒకే రకమైన ఫీలింగ్ అంటున్నారు. అధికార పార్టీలో ఉన్న వారు అంతా నిరాశతోనే ఉంటున్నారు. ఏ ఒక్క అధికారి తాము చెప్పిన మాట వినడంలేదు. తమకు అసలు గౌరవం లేదు అన్నదే వైసీపీ ఎమ్మెల్యేల ఫీలింగ్. అయితే జనాలు ఎంత కాదనుకున్నా ఎమ్మెల్యే వద్దకు వస్తారు, సమస్యలు చెబుతారు. వాటిని తీర్చమని కూడా కోరతారు. ఆ పని మీద అధికారులకు ఫోన్లు చేసినా కలసినా కూడా వారి నుంచి సరైన రెస్పాన్స్ లేకుండా పోతోందని వైసీపీలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. కోలగట్ల తో పాటు చాలా మంది ఎమ్మెల్యేలు ఇలాగే తరచూ ఆవేశానికి గురి అవుతున్నారు.ఎమ్మెల్యేలు అయితే ఏమో రాజ భోగం పడుతుంది అనుకున్నాం, కానీ అసలు ఏమీ పనులు జరగడంలేదు. చూస్తూండగానే సగం పాలన ముగిసింది. ఇక మిగిలింది కూడా ఇలాగే సాగిపోతుంది. మళ్ళీ జనాల వద్దకు వెళ్ళి ఓట్లు ఎలా అడుగుతాం అన్నదే వైసీపీ ఎమ్మెల్యేలకు పట్టుకున్న బెంగగా ఉంది. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. దాంతో నిధులు ఏవీ రావడంలేదు. ఎమ్మెల్యేలకు ప్రతీ నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు ఇస్తామని సీఎం అయిన తొలినాళ్ళలో జగన్ చెప్పుకొచ్చారు. కానీ అది ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. ఇక చిన్న పని దగ్గర నుంచి కూడా చేయించుకోలేని దుస్థితి. దాంతోనే ఎమ్మెల్యేలకు బీపీ పెరిగిపోతోంది అంటున్నారు. మరో వైపు ఎమ్మెల్యే కావడానికి చేసిన అప్పులకు వడ్డీలు పేరుకుపోయి ఉన్నాయి. వాటిని చూసుకుని కూడా ఎమ్మెల్యేలు తరచూ ఆగ్రహానికి గురి అవుతున్నారని అంటున్నారు. మరి వారి బాధను ఎవరు తీరుస్తారు అంటే జవాబు కష్టమే.

# మోదుగుల ఆశలకు మళ్లీ బ్రేక్ తప్పదా



గుంటూరు, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)సీనియర్ నాయకుడు.. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి.. తనదైన శైలిలో రాజకీయం చేస్తున్నారని అంటున్నారు వైసీపీలో సీనియర్లు. 2009 నుంచి 2019 ఎన్నికల ముందు వరకు ఆయన టీడీపీలో ఉన్నారు. అయితే గత ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబును పరోక్షంగా టార్గెట్ చేసిన ఆయన రెడ్డి రాజ్యం వస్తే.. తప్ప రెడ్లకు స్వేచ్ఛ లేదంటూ.. కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే వైసీపీ పంచన చేరారు. 2009 ఎన్నికల వేళ ఆయన ప్రజారాజ్యం నుంచి టీడీపీలోకి జంప్ చేశారు. ఆ ఎన్నికలలో గుంటూరు జిల్లా నరసారావుపేట పార్లమెంటు నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్నారు.అయితే.. 2014 నాటికి రాయపాటి కోసం సీటు త్యాగం చేసి గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి విజయం దక్కించుకున్నా రు. ఈ క్రమంలోనే ఆయన చంద్రబాబు మంత్రివర్గంలో బెర్త్ను ఆశించారు. అయితే.. బాబు ఆయనకు అవకాశం ఇవ్వలేక పోయారు. దీనికి పలు ఈక్వేషన్లు కూడా ఉన్నాయి. కానీ, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాత్రం స్వపక్షంలోనే విపక్షం మాదిరిగా మారిపోయారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంపై బహిరంగవేదికలపైనే విమర్శలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఈ క్రమంలో పట్టుబట్టి గుంటూరు పార్లమెంటు సీటు తెచ్చుకున్నారు. టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ గల్లా జయదేవ్ను ఓడిస్తానని.. శపథాలు కూడా చేసి మరీ ఓడిపోయారు.ఇక, అప్పటి నుంచి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి సైలెంట్గా ఉంటున్నారు. అడపాదడపా.. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా.. పెద్దగా నిన్న మొన్నటి వరకు ఆయన ఊపు చూపించలేక పోయారు. ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్సీ కోరుకుంటున్నా రనే ప్రచారం తెరమీదికి వచ్చింది. జగన్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మొర వినలేదు. అయితే.. ఇప్పుడు అనూహ్యంగా మోదుగుల తన నిర్ణయాన్ని మార్చు కున్నట్టు వైసీపీలోనే చర్చ సాగుతోంది. గతంలో తాను విజయందక్కించుకున్న గుంటూరు వెస్ట్పై కన్నేశారట.వాస్తవానికి గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీ టికెట్పై గెలిచిన మద్దాలి గిరిధర్.. అనంతర కాలంలో వైసీపీకి జైకొట్టిన విషయం తెలిసిందే. అయితే.. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి తాను పోటీ చేస్తానని.. తన అనుచరులతో ప్రచారం చేయిస్తున్నారు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి. అదే సమయంలో గిరికి చాపకింద నీరులా.. కీలక నేతలతో మోదుగుల వేణుగోపాల్ రెడ్డి టచ్లో ఉంటున్నారని సమాచారం. నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోను, ముఖ్యమంత్రి జగన్తోనూ సయోధ్యతో ముందుకుసాగుతున్నారట. పైగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఇద్దరూ కూడా మోదుగులకు బావమరుదులే..! దీంతో ఇప్పుడు ఎమ్మెల్సీ అడిగినా రాదని.. వెస్ట్ సీటే టార్గెట్గా మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కొత్త రాజకీయం ప్రారంభించారట. ఇక గిరి కూడా అంత వాయిస్ ఉన్న నేత కాకపోవడంతో పాటు పార్టీ మారడంతో వైసీపీలో ఇమడ లేకపోతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమ నాయకుడికే ఈ సీటు దక్కుతుందని.. మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వర్గం ప్రచారం చేస్తుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వారసుడి కోసం రఘునాధుడు యత్నాలు

అనంతపురం, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు. దశాబ్దాల కాలం నుంచి టీడీపీలో కీలకంగా పని చేస్తున్న పల్లె?1999 ఎన్నికల్లో తొలిసారి టీడీపీ తరుపున అనంతపురం జిల్లాలోని నల్లమడ నుంచి ( రద్దయ్యింది) ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇక 2009, 2014 ఎన్నికల్లో పుట్టపర్తి నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో చంద్రబాబు క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. అయితే మధ్యలో రాజకీయ సమీకరణాల నేపథ్యంలో పల్లె రఘునాథ్ రెడ్డి పదవి పోయింది. ఆ తర్వాత బాబు ఆయనకు విప్ పదవి ఇచ్చి గౌరవించారు.ఇక 2019 ఎన్నికల్లో పల్లె పుట్టపర్తి నుంచి పోటీ చేసి పల్లె రఘునాథ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. పల్లె ఓటమి ఒక ఎత్తు అయితే ఆయన చరిత్రలోనే లేనంత ఘోరంగా ఓడిపోయారు. ఓడిపోయాక పల్లె అంత దూకుడుగా రాజకీయాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. వయసు మీద పడటంతో యాక్టివ్గా తిరగడం లేదు. ఆయన భార్య ఆకస్మిక మరణం తర్వాత పల్లె రఘునాథ్ రెడ్డి రాజకీయాలపై అంత ఆసక్తిగా ఉన్నట్టు లేరు. ఈ గ్యాప్లోనే అదే జిల్లాకు చెందిన కొందరు టీడీపీ నేతలు పుట్టపర్తిపై కన్నేసేందుకు కొత్త రాజకీయం చేస్తూ వచ్చారు.అయితే పల్లె రఘునాథ్ రెడ్డి వీటిన్నింటికి తన వారసుడితో చెక్ పెట్టేస్తున్నారు. పల్లె వారసుడు కృష్ణకిషోర్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీ తరుపున యాక్టివ్గా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి బరిలో తనయుడుని నిలబెట్టాలని పల్లె రఘునాథ్ రెడ్డి గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై పార్టీ కేడర్లోనే అసంతృప్తి ఉంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పుట్టపర్తిలో టీడీపీ, వైసీపీకి గట్టి పోటీనే ఇచ్చింది. అటు మున్సిపాలిటీలో కూడా వైసీపీకి పోటీ ఇచ్చింది.రెండేళ్లలోనే వైసీపీ ఎమ్మెల్యే మీద వ్యతిరేకత పెరగడం పల్లె రఘునాథ్ రెడ్డి ఫ్యామిలీకి కలిసిరానుంది. ఇటు టీడీపీ కేడర్తో పాటు లోకేష్ సైతం అక్కడ టీడీపీని స్ట్రాంగ్ చేయాలంటే కృష్ణకిషోర్ అయితేనే కరెక్ట్ అని భావిస్తున్నారు. పల్లె సైతం వచ్చే ఎన్నికల్లో తాను సైడ్ అయ్యి, తనయుడుకు టికెట్ ఇప్పించుకోవాలని పల్లె చూస్తున్నారు. ఇప్పటికే టీడీపీలో వారసుల హంగామా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో పల్లె వారసుడి ఎంట్రీకి పెద్దగా అడ్డంకులు లేకపోవచ్చు..!

# మాస్క్ తో కరోనాకు జయిద్దాం

**-బాధ్యతగా వ్యవహరిద్దాం**

**సెట్నెల్ సీఈఓ డి. పుల్లయ్య**

నెల్లూరు ఆగస్టు 31, (న్యూస్ పల్స్) స్థానిక వెంకటేశ్వరపురం బ్రిడ్జి సెంటర్లలో జిఓ ఎన్జీఓ పిలుపు మేరకు పీఎంపీ అసోసియేషన్, బ్లాక్ బోర్డ్ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో నో మాస్క్, నో సేల్, నో ఎంట్రీ, నో రైడ్ పై అవగాహన, ర్యాలీ,మరియు మాస్కులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న సెట్నెల్ సీఈఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాస్క్ దరించినట్లైతే కరోనాను జయించవచ్చని, దీనిపట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కరోనా వ్యాధి పట్ల పీఎంపీ, బీబీయంయం లు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిఓ ఎన్జీఓ నోడల్ అధికారి డా.ఎ. మహేందర్ రెడ్డి, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి ఎ. జయప్రకాష్, నారాయణ హాస్పిటల్ ప్రొఫెసర్ డా.పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా బారిన పడి, ప్రాణాలు కోల్పోవద్దని, మాస్క్ ధరించి, భౌతిక దూరం పాటిస్తూ, తరచుగా చేతులు శుభ్రపరచుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ టీకా వేసుకోవాలని అవగాహన కల్పించారు. జాగ్రత్తగా ఉంటూ కరోనాను తరిమేద్దమని తెలుపినారు., అనంతరం ర్యాలీ నిర్వహించి, షాప్ లకు, వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ, మాస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, బ్లాక్ బోర్డ్ అధ్యక్షులు నరసాపురం ప్రసాద్, రూడ్స్ అధ్యక్షులు రసూల్, జిల్లా కో.ఆర్డినేటర్ బాలకృష్ణ, పీఎంపీలు రామదాసు, పెంచలయ్య, బదీవుద్దీన్, అన్నపూర్ణ, రాజేష్, నారాయణ, సెట్నెల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు నియోజకవర్గాల్లో శ్రీరామ్ పాదయాత్ర

అనంతపురం, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)రాజకీయాలకు పాదయాత్రలకు అవినాభావ సంబంధం ఉన్న విషయం తెలిసిందే. ప్రజల నుంచి సెంటిమెంటును ప్రోదిచేసుకునేందుకు నాయకులు ఎక్కువగా అవలంభిస్తున్న కార్యక్రమాల్లో పాదయాత్రకు మించిన కార్యక్రమం మరొకటి లేదనేది వాస్తవం. ఈ క్రమంలోనే ఆదిలో వైఎస్ రాజశేఖరరెడ్డితో ప్రారంభమైన పాదయాత్ర పాలిటిక్స్ను.. తర్వాత.. చంద్రబాబు కూడా అందుకున్నారు. ఇక, ఆ తర్వాత వైఎస్ కుమార్తె.. షర్మిల, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ కూడా పాదయాత్రలను చేసిన వారే. తెలుగు గడ్డపై పాదయాత్రల రాజకీయాలకు ఉన్న సెంటిమెంట్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే ?ఈ క్రమంలో పాదయాత్రల ద్వారా ఆయా నేతలు ముఖ్యమంత్రులు కూడా అయ్యారు. వైఎస్, జగన్, చంద్రబాబు పాదయాత్రల ద్వారా.. ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. దీంతో ఇప్పటి తరం నేతలు కూడా ఇదే మార్గం పట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లాకుచెందిన పరిటాల ఫ్యామిలీ.. కొన్నాళ్లుగా ఇదే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాలు చేస్తున్న పరిటాల కుటుంబానికి ఇక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. అయితే.. గత ఎన్నికల్లో మాత్రం పరిటాల వారసుడిగా రంగంలోకి వచ్చిన శ్రీరామ్.. రాప్తాడు నుంచి పోటీ చేసి ఓడిపోయారు.అయితే.. వచ్చే ఎన్నికల్లో ధర్మవరం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు నుంచి కూడా సానుకూల సిగ్నల్ అందినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వైపు ప్రజలను తిప్పుకొనేందుకు శ్రీరాం పాదయాత్ర ను ఎంచుకుంటున్నట్టు సమాచారం. అనంతపురం జిల్లాలో తమ ఫ్యామిలీకి పట్టున్న నియోజకవర్గాల్లో శ్రీరామ్ పాదయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నారట. తాను పోటీ చేయాలని అనుకుంటోన్న ధర్మవరం నియోజకవర్గంలో ఈ పాదయాత్ర ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది.ఆ తర్వాత రాప్తాడు, పెనుగొండ నియోజకవర్గాల్లోనూ ఇది కొనసాగుతుందని అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పరిటాల ఛరిష్మా తగ్గిందన్న టాక్ వినిపిస్తోంది. ప్రజలను మళ్లీ పరిటాల ఫ్యామిలీ వైపు తిప్పుకోవడంతోపాటు.. తన రాజకీయాల ను బలోపేతం చేసుకునేదిశగా శ్రీరాం.. వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణయించుకున్నారు. అందుకు పాదయాత్రను ఎంచుకున్నరా?. దీనికి సంబంధించి త్వరలోనే క్లారిటీ వస్తుందని అంటున్నారు పరిటాల వర్గం నేతలు.

## వైసీపీలో వన్ మ్యాన్ షో

**డమ్మీలుగా మారుతున్న నేతలు**

విజయవాడ, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పూర్తిగా వన్ మ్యాన్ షో తో బండి లాక్కొస్తున్నారు. ఒక్క బటన్ నొక్కి వందల, వేలకోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల ఫలాలు వెళ్ళేలా వ్యవస్థను నిర్వహిస్తూ విపక్షానికే కాదు స్వపక్షానికి చుక్కలు చూపిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా వ్యవస్థలో లోపాలు తెలియడంతో ఈ నగదు బదిలీ కార్యక్రమం చకచకా చేసుకుపోతున్నారు. ఇది ఆయన వరకు బాగానే ఉంది. అయితే ప్రచార పటాటోపాలతో తమ చేతుల మీద ఇలాంటి నగదు బదిలీ కార్యక్రమాలు జరిపించి ఉంటే వ్యక్తిగత ఇమేజ్ పెరిగే అవకాశం ఉంటుందని లోలోపల ఎంపీ, ఎమ్మెల్యేలు మధన పడుతున్నారు. కానీ జగన్ ఆ ఛాన్స్ ఇచ్చే ప్రశ్నే కనిపించడం లేదు. ఎందుకంటే అలా చేస్తే ఎన్నికల సమయంలో టికెట్లు ఇవ్వని నేతలు రెబల్స్ గా లేదా ప్రత్యర్థి పార్టీల్లో చేరి తలపోటు కావడం అధినేత జగన్ కు అస్సలు ఇష్టం లేదు. అందుకే ఏ చిన్న అవకాశం నేతలకు ఇవ్వదలుచుకోనట్లే వైసిపి బాస్ ఆలోచనగా కనిపిస్తుంది.ప్రస్తుతం ఏపీ లో ఎంపీ, ఎమ్మెల్యేలకు పెద్దగా పని ఉండటం లేదు. జగన్ పెట్టే వీడియో కాన్ఫరెన్స్ లు సైతం జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ ఆన్ లైన్ మీటింగ్స్ కు దగ్గరలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలే హాజరు అవుతున్నారు. అందులో కూడా ఒక సెకను బాగున్నారా అన్నా, అక్కా అంటూ పలకరించే జగన్ నేరుగా లబ్ది దారులతో మాట్లాడేందుకు ఎక్కువ సమయం వెచ్చిస్తున్నారు. ప్రజాప్రతినిధులను తనతో మాట్లాడేందుకు ఆన్ లైన్ లో కూడా ఆయన అవకాశం ఇవ్వడం లేదు.అర్హత ఉండి ఎంపిక కానీ వారికి ప్రతీ పథకానికి తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా అవకాశం ఉంటుంది. దాంతో ప్రజాప్రతినిధులు కానీ పార్టీ క్యాడర్ కి కానీ నేరుగా ఎలాంటి కనెక్షన్ లేకుండా పోయింది. సంక్షేమ పథకాలకే నిధులు అన్ని వెచ్చిస్తుంటే రోడ్లు, డ్రైన్ లు ఇతర మౌలిక సదుపాయాల అంశాల్లో స్థానిక నేతలే ప్రజలకు టార్గెట్ అవుతున్నారు. వీటికి నిధులు తేలేక ప్రజలు సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నా ఏమి చేయలేకపోతున్నారు నాయకులు. నెలకు నాలుగు ఐదు వర్చ్యువల్ మీటింగ్స్ తో సంక్షేమ పథకాలకు నిధులను ఇదే రీతిన తమ పార్టీ అధినేత జగన్ బటన్ నొక్కుకుంటూ పోతే తమకు ఎలాంటి గుర్తింపు భవిష్యత్తులో కూడా ఉండటం కష్టమేనని నేతలు వాపోతున్నా వారిగోడు జగన్ గుర్తించి పరిష్కారం చూపడం అయ్యే పనికాదన్నదే పొలిటికల్ వర్గాల్లో టాక్. దాంతో వీరంతా ఎంపి, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోవడం ఖాయంగానే కనిపిస్తుంది.

## తండ్రి, కొడుకుల ఆశలు

కాకినాడ, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)త ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి ప్రతిపక్షానికి పరిమితం కావడంతో ఆ పార్టీకి చెందిన చాలామంది నేతలు అధికార వైసీపీలోకి జంప్ చేసిన విషయం తెలిసిందే. అలాగే పలువురు నేతలు పూర్తిగా సైలెంట్ అయ్యారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు దాటేసింది. ఇప్పటికే అధికార వైసీపీపై వ్యతిరేకత మొదలవుతోందన్న అంచనాల నేపథ్యంలో రెండేళ్లుగా పూర్తి సైలెంట్గా ఉన్న టీడీపీ నేతలు యాక్టివ్ అవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్చార్జ్లు లేని, ఇన్చార్జ్లు యాక్టివ్గా లేని చోట్ల కొత్త ఇన్చార్జ్లను పెట్టే ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది.ఇదే సమయంలో కాకినాడ పార్లమెంట్ సీటు సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ వారసుడు నవీన్కు ఇవ్వొచ్చని తెలుస్తోంది. గత ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ తరుపున చలమలశెట్టి సునీల్ పోటీ చేసి స్వల్ప మెజారిటీ తేడాతో ఓడిపోయారు. ఓడిపోయాక సునీల్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాకినాడ పార్లమెంట్ స్థానంలో టీడీపీకి నాయకుడు లేరు. అయితే కాకినాడ పార్లమెంటరీ జిల్లా టీడీపీ అధ్యక్షుడుగా నవీన్ పనిచేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో యాక్టివ్గా ఉంటూ, ఏడు అసెంబ్లీ స్థానాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు.పార్లమెంట్ పరిధిలో తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ సిటీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో పెద్దాపురం మినహా మిగిలిన అన్నీ స్థానాల్లో టీడీపీ ఓడిపోయింది. అయితే ఇప్పుడు ఆ స్థానాల్లో ఇంచార్జ్లతో కలిసి నవీన్, పార్టీని వైసీపీకి ధీటుగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే రెండు, మూడు చోట్ల టీడీపీ పరిస్థితి మెరుగైనట్లు తెలుస్తోంది. జగ్గంపేట, ప్రత్తిపాడు, కాకినాడ సిటీ లాంటి నియోజకవర్గాల్లో రెండేళ్లలోనే మార్పు కనిపిస్తోంది.జ్యోతుల ఫ్యామిలీ సొంత నియోజకవర్గం జగ్గంపేట కూడా కాకినాడ పార్లమెంట్ పరిధిలోనే ఉంది. ఇక వచ్చే ఎన్నికల్లో నవీన్ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. జిల్లా రాజకీయాల్లో నవీన్ ఎంపీ బరిలోనే ఉంటారని ఓ ప్రచారం అయితే జరుగుతోంది.

# యార్లగడ్డ లక్కీయెస్ట్ పర్సన్

విశాఖపట్టణం, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)తెలుగు రాజకీయాల్లో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్న పేరు తెలియని వారు ఉండరు. ఆయన 1995లో టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యునిగా చంద్రబాబుకు ఇష్టం లేకపోయినా హరిక్రిష్ణ మద్దతు సాధించి గెలిచిన నేత. ఆ మీదట బీజేపీకి మద్దతు సాధించి కేంద్ర స్థాయిలో కూడా పరపతి పెంచుకున్నారు. తరువాత కాలంలో చంద్రబాబు నుంచి వేరుపడి నందమూరి హరిక్రిష్ణ అన్న తెలుగుదేశం పార్టీకి తెర వెనక వ్యూహకర్తగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మారారు. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయ్యాక ఆయనతో సన్నిహిత సంబంధాలు నెరిపారు. ఇపుడు ఆయన తనయుడు వైఎస్ జగన్ కి అత్యంత ఇష్టుడిగా మారి వైసీపీ జమానాలోనూ రాణిస్తున్నారు.జగన్ కొందరి విషయంలో మాత్రమే ప్రత్యేక ప్రేమ చూపిస్తారు. అలాంటి ప్రేమను పొందిన వారిలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ముందు వరసలో ఉన్నారు. జగన్ ఇలా అధికారంలోకి రాగానే అలా అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ను నియమించారు. రెండేళ్ళ పాటు ఆ పదవిలో ఆయన కొలువు తీరారు. క్యాబినేట్ ర్యాంక్ పదవి ఇది. తాజాగా ఆ గడువు పూర్తి అవుతూనే మరో తడవ ఆయనకే కిరీటం అప్పగించారు. నిజానికి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గత రెండేళ్లలో ఆ పదవిలో కూర్చుని ఏం చేశారు అన్నది ఒక ప్రశ్న అయితే ఆయన వైసీపీకి ఏం సేవలు చేశారు అన్నది మరో ప్రశ్నగా ముందుకు వస్తోంది. మరి ఆయన అంటే జగన్ కి ఎందుకంత మోజు అని కూడా వైసీపీలో చర్చ సాగుతోంది.తెలుగు భాష ఉద్ధరణ అన్నది నిరంతర ప్రక్రియ. అధికార భాషా సంఘం బాధ్యతలు కూడా చాలా కీలకం. కానీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాత్రం ఎంతవరకూ క్రియాశీలకంగా వ్యవహరించారు అన్నదే డౌట్ గా చెబుతారు. మరో వైపు టీడీపీ సహా ఇతర పార్టీలు అయితే ఏపీలో తెలుగు ఎక్కడ ఉంది అంటున్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కేవలం పదవి అనుభవించడానికే పరిమితం అయ్యారు తప్ప తెలుగు భాషా వికాసానికి చేసినది ఏదీ లేదని కూడా అంటున్నారు. మరో వైపు యార్లగడ్డ తెలుగు భాషాభివృద్ధికి ప్రత్యేక సూచనలు కానీ తీసుకునన చర్యలు కానీ లేవని, పైగా ఇంతవరకూ చేసిందేంటో చెప్పాలని భాషాభిమానులు అంటున్నారు.ఇక యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఎపుడూ విశాఖలోనే ఉంటారు. లేకపోతే తన సొంత పనులు చూసుకుంటారు అన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఆయన ఆఫీస్ ఎక్కడ ఉంది. ఆయన అసలు ఆఫీస్ కి వెళ్తున్నారా అంటే జవాబు ఉండదు. ఇక తాజాగా ఆయన కోరడం ప్రభుత్వం అంగీకరించడం జరిగిందిట. అదేంటి అంటే అధికార భాషా సంఘం ఆఫీస్ ని విశాఖలోనే ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఓకే చెప్పారుట. మరి ఈ విధంగా యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఆఫీస్ ని విశాఖలో తెచ్చుకున్నా తన హోదాకు అప్పగించిన బాధ్యతలకు తగిన రీతిన స్పందించి పనిచేస్తారా అన్నదే ప్రశ్న అంటున్నారు ప్రత్యర్ధి వర్గాలు. మరో వైపు చూస్తే వైసీపీ కోసం కష్టపడిన వారు లక్షలలో ఉన్నారు. వారిలో కూడా మేధావులు, తెలుగు భాషాభిమానులు ఉన్నారు. మరి వారిని పక్కన పెట్టి రెండు సార్లు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కి ఈ పదవి అప్పగించడం ఏంటి అని గుర్రుమంటున్నారు. ఆయన వైసీపీ కోసం ఏనాడైనా మాట్లాడారా అని కూడా నిలదీస్తున్నారు. మొత్తానికి ఇవన్నీ పక్కన పెడితే యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్న వారు చాలా అదృష్టవంతులు అన్నది ప్రత్యర్ధులు సైతం అంగీకరిస్తారు. ఆయనకు అన్నీ పార్టీలలో మిత్రులు ఉన్నాయి. అందుకే పదవులు అలా వచ్చేస్తూ ఉంటాయని చెబుతారు.

# కార్గో రవాణా ద్వారా రూ.285.60 కోట్లు ఆదాయం

**మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ సెజ్, రామయపట్నం పోర్టుల అభివృద్ధి**

**ఓడరేవు ప్రాంతాల్లో ఫిషింగ్ హార్బర్లకు ప్రగతికి ప్రతిపాదనలు**

**సముద్ర మార్గ రవాణా అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం**

**ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి**

విశాఖపట్నం.. ఆగస్ట్ 31 సముద్ర మార్గ రవాణా, వ్యాపార వ్యవస్థను అభివృద్ధి పరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహాన్ని అందిస్తుందని రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరం వీజేఎఫ్ డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలను, కార్గో డిమాండ్ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పోర్టుల ప్రగతి పై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మచిలీపట్నం, భవనపాడు, కాకినాడ సెజ్, రామయపట్నం పోర్టుల ప్రగతికి కార్యాచరణ జరుగుతోందన్నారు. నిజాంపట్నం ఫేజ్-2, మచిలీపట్నం ఫేజ్-2, ఉప్పాడ, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లను రూ.1221 కోట్లతో నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదే విధంగా బుదగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమాడక (విశాఖ), బియ్యపు తిప్ప (వెస్ట్ గోదావరి, ఓడరేవు (ప్రకాశంజిల్లా)లలో ఫిషింగ్ హార్బర్లు ప్రగతిని ప్రణాళికలను తయారు చేయ్యడం జరిగిందన్నారు. గతంలో మారిటైంశాఖ తీవ్రనిర్లక్ష్యానికి గురయిందని, కుంటుపడిన ప్రగతికి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ స్వస్తి పలికి అన్ని విధాల ఈ శాఖను బలోపేతం'చేస్తుందన్నారు. ఈ శాఖలలో ఖాళీలను కూడా భర్తీ చేస్తూ సమద్రమార్గ రవాణా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది కాకినాడ పోర్టు, రామాయపట్నం పోర్టు, గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టుల కార్గో రవాణా ద్వారా రూ.285.60 కోట్లు రూపాయల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభించిందన్నారు. ఈ ఏడాది జూన్ మాసం వరకు రూ. 70.57 కోట్ల రూపాయలు వరకు ఆదాయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో సుమారు ఎనిమిది వరకు పిషింగ్ హార్బర్లు, నాలుగు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు అభివృద్ధి దశలో కార్యకలాపాలు ముందుకు సాగుతున్నాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిని అర్జిస్తున్న విశాఖపట్నంలో మారిటైం బోర్డు సేవలను మరింత విస్తృతపరిచి పోర్టుల ప్రగతికి అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అన్ని వర్గాల వారి సహాయసహకారాలను తీసుకుంటూ పోర్టు, ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి పరుస్తామని ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండదన్నారు. ప్రతిష్టాత్మకమైన మారిటైం బోర్డు చైర్మన్ గా తనను నియమించిన రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, ఉత్తరాంధ్ర నాయకులు విజయసాయిరెడ్డి, వై.సి.పి. రాష్ట్ర నాయకులకు కాయల వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎప్పుడూ జర్నలిస్ట్ లుకు అండగా ఉంటామని. తన వంతు సహకారము అందిస్తామన్నారు..

# అప్పు ఇవ్వలేదని మట్టుపెట్టాడు

గుంటూనే అప్పు అడిగితే ఇవ్వలేదనే కోపంతో ఒక వ్యక్తిని హత్య చేసిన ఘటన గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలో సంచలనం సృష్టించింది. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాక గ్రామంలో ఈనెల 23వ తేదీన హత్య జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు మృతుడి ఇంటి వెనుక నివాసం ఉంటున్న కిరణ్ కుమార్ అనే యువకుడు డబ్బులు అడిగితే ఇవ్వలేదనే కోపంతో మృతుని ఇంట్లో ఉన్న సమయంలో సుత్తి తో తలపై కొట్టి మృతుని ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని ని పరారయ్యాడు. పొన్నూరు రూరల్ సీఐ ఆధ్వర్యంలో కేసు విచారించి ముద్దాయిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపట్ల డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మృతుడు కొండపాటూరు గ్రామంలో బట్టలు కుట్టుకుంటూ, వడ్డీ వ్యాపారం చేసుకునే వాడిని ముద్దాయి కిరణ్ కుమార్ ఎన్ని సార్లు డబ్బులు అడిగినా ఇవ్వకపోవడంతో మృతుడు ఒంటరిగా ఉన్న సమయంలో ఇంట్లోకి వెళ్లి డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో సుత్తితో తలపై మోది అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు.

# దిశా చట్టం ఎప్పటికి నుండి అమలవుతుందో చెప్పాలి

**తెలుగు మహిళా ఆధ్వర్యం లో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా**

చిత్తూరు ఆగష్టు 31 దిశా చట్టం ఎప్పటికి నుండి అమలవుతుందో సెలవివ్వాలని డిమాండ్ చేస్తూ తెలుగు మహిళా ఆధ్వర్యం లో శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు మహిళా నాయకులు, సరోజమ్మ, విజయలక్ష్మి, జనీత లు మాట్లాడుతూ ఇప్పటి వరకూ వైసీపీ ప్రభుత్వం అధికారం లో వచ్చినప్పటి నుండి 550మంది కి పైగా ఆడబిడ్డలు బలైతే,7రోజుల్లో దర్యాప్తు,14రోజుల్లో కోర్టు విచారణ 21వ రోజూ ఉరి అన్నారు కదా ఇప్పటి వరకూ ఎందుకు శిక్షలు అమలు చేయలేదని దుయ్యబట్టారు. భాదితులందరికి ఎప్పుడు న్యాయం చేస్తారో తెలపాలని, లేని పక్షంలో ఇంకా ఉధృతంగా నిరసన జ్వాలలు చెలరేగుతాయని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు రక్షణ కరువైంది ఆంధ్రప్రదేశ్లో ఆడబిడ్డలు స్వేచ్చగా తిరిగే పరిస్థితి లేదని ఆడబిడ్డలకు రక్షణ కల్పించలేని జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా అవసరమా సొంత చెల్లి కి న్యాయం చేయలేని ఈ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆడబిడ్డలకు ఏ విధంగా న్యాయం చేస్తాడు అర్థం కావడం లేదని లేని చట్టాన్ని తెచ్చి ఆడబిడ్డల మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి అంటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోరెడ్డి గురువారెడ్డి, ప్రకాష్ నాయుడు, భాష,నారాయణ,కిట్టు, బుజ్జి,షాకీర్, జిలాని, రజనీకాంత్, మణి, భాస్కర్, హేమంత్, కొబాకు లక్ష్మణ్, సన్నీ, ప్రవీణ్,బాలాజీ రెడ్డి,తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ తిరుపతి పార్లమెంట్ మీడియా కన్వీనర్ శ్రీరామ్ బాబి సోషల్ మీడియా కోఆర్డినేటర్ జై బాబు తిరుపతి పార్లమెంట్ యువత కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలుగుబంటి హల్చల్

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో ఎలుగుబంటి హాల్ చల్ చేసింది. మండలంలో వేసవిలో స్వైరవిహారం చేసే ఈ వణ్యప్రాణి చిన్నవంక,బాతుపురం గ్రామ మధ్యలో స్థానికులకు కన్పించింది. కొందరు అటు ఇటు రాకపోకలు చేస్తుండగా రోడ్డుకు ఆనుకుని ఉన్న తోటలో కొందరు యువత వాకింగ్ చేస్తుండగా ఎలుగుబంటిని చూసి స్థానికులను అప్రమత్తం చేశారు. మరికొందరుఎలుగుబంటి కన్పించడంతో ఉలిక్కిపడ్డారు. అది తోటలోనే అరగంటకు పైగా మకాం వేసింది. యువత కేకలు వేయడంతో మెల్లగా వాటి గమ్యం వైపు వెళ్లిపోయింది. దీంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలుగుబంటి సంచరిస్తున్న పరిస్థితిని కొందరు సెల్ ఫోన్లో బందించగా మరికొందరు అటవీ అధికారులకు సమాచారాన్ని అందించారు.

# రమ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తమర్ల సత్యనారాయణ**

విశాఖపట్నం,ఆగష్టు 31 గుంటూరు పెదకాకాని మెయిన్ రోడ్డు లో ఆగష్టు15ను రోజున హత్యకు గురైన సంగతి అందరికీ తెలిసిందే ...ఈ రోజు రమ్య కుటుంబాన్ని ఆదుకోవాలని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు తమర్ల సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికీ స్వాతంత్ర్యం వచ్చిన ఆగష్టు 15 న గుంటూరు పెదకాకాని ప్రాంతంలో రమ్య హత్యకు గురి కావాడం ప్రభుత్వ వైఫల్యమేనని హత్య జరిగి 15 రోజులు కావస్తున్నా ఇప్పటికీ నిందితులను ఎటువంటి శిక్ష విధించ లేదని దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఈ ప్రభుత్వం వచినప్పటినుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దశ దిశ లేని చట్టంగా దిశా చట్టం ఉందని అన్నారు.అనంతరం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాంజి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నా చట్టాలు వైసీపీ నాయకులకు చుట్టంగా మారిందని రాష్ట్రంలో అసమర్థ పాలన నడుస్తుందని మహిళల పై దాడులు,హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించు పరిస్థితుల్లో ఇప్పటికైనా రమ్యకు హత్య చేసిన వారిని కఠినంగా శిక్షంచాలని లేదా పెద్ద ఎత్తున విద్యార్ది సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సర్పంచులు బాకురు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి, టి.ఎన్. ఎస్ ఎఫ్ నాయకులు గంగాధర్,జర్సింగి నాని,విక్రమ్,వినోద్,దిలీప్,సురేష్, తెలుగు యువత నాయకులు చఫలి శంకర్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగల ఆరెస్టు

కడప కడప, చిత్తూరు జిల్లాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసారు. మొత్తం 30 లక్షల విలువైన 31 పల్సర్ బైకులు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ తో పాటు స్ప్లెండర్,గ్లామర్ బైకులు స్వాధీనం చేసుకున్నారు. పల్సర్ బైక్ ల మక్కువతో ఎక్కువ శాతం పల్సర్ లను నిందితులు దొంగిలించారు. కడప జిల్లా రాయచోటి కి చెందిన కట్టుబడి రత్నం,అనంతపురం జిల్లా కదిరికి చెందిన జంగాల మురళి లను అరెస్ట్ చేసారు. మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బు రాజన్ నిందితుల వివరాలు వెల్లడించారు. బైక్ దొంగలను అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన రాయచోటి డిఎస్పీ శ్రీధర్, సిఐ రాజు, ఎస్సైలు నరసింహ రెడ్డి, మహమ్మద్ రఫీ మరియు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సెప్టెంబరు 1 నుంచి 5 వ తేదీ దాకా మైసూరు దత్త పీఠంలో చతుర్వేద హవనం

తిరుమల,,ఆగస్టు 31శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి అభ్యర్థన మేరకు మైసూరు దత్త పీఠం లో సెప్టెంబరు 1 నుంచి 5 వ తేదీ వరకు ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస పంచాహ్నిక చతుర్వేద హవనం కార్యక్రమం నిర్వహించనున్నారు. లోకక్షేమం, ఆరోగ్యం, ఐశ్వర్య వృద్ధి, అతివృష్టి, అనావృష్టి నుంచి ప్రపంచాన్ని కాపాడాలని ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారు అవతరించిన శ్రావణ మాసంలో బహుళ దశమి నుంచి ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. హోమ గుండాలు ఏర్పాటు చేసి నాలుగు వేదాల్లోని అన్ని మంత్రాలను పఠించి యజ్ఞేశ్వరునికి సమర్పణ చేస్తారు. ఇందులో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు వేద విద్వాంసుల ప్రసంగాలు, రాత్రి 7 నుంచి 8 గంటల దాకా భజనలు, నృత్య రూపకం, సంగీత కచేరీలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 1వ తేదీ వేదోక్త యజ్ఞం - ప్రయోజనాలు అనే అంశంపై విజయవాడకు చెందిన బ్రహ్మశ్రీ వి. లక్ష్మీనారాయణ ఘనాపాటి ఉపన్యసిస్తారు. 2వ తేదీ చతుర్వేద హవనం - ప్రాశస్త్యం అనే అంశం మీద జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య మురళీధరశర్మ ఉపన్యాసం ఉంటుంది. 3వ తేదీ వేద భారతి - యజ్ఞ దేవతలు అనే అంశం మీద కర్నాటక రాష్ట్ర సంస్కృత విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య కె ఈ దేవనాథన్ ఉపన్యసిస్తారు. 4వ తేదీ ప్రస్తుత కాలంలో వేద హవనాలు - వాటి ఆవశ్యకత అనే అంశం మీద టీటీడీ ఎస్వీ వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి ఆకెళ్ళ విభీషణ శర్మ ప్రసంగిస్తారు. 5వ తేదీ పూర్ణాహుతి కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

# ఉత్తరకొరియా మళ్లీ అణు కార్యకలాపాలు



న్యూ ఢిల్లీ ఆగష్టు 31 ఉత్తరకొరియా తన ప్రధాన అణు రియాక్టర్ను అణ్వస్త్ర ఇంధన ఉత్పత్తి కోసం తిరిగి ప్రారంభించినట్లు కనిపిస్తోందని అంతర్జాతీయ అణు శక్తి సంస్థ(ఐఏఈఏ) తెలిపింది. తమ దేశంపై విధించిన ఆంక్షల తొలగింపు, ద.కొరియాతో సైనిక విన్యాసాలను అమెరికా నిలిపివేయకుంటే అణ్వస్త్ర తయారీని తిరిగి ప్రారంభిస్తామంటూ ఉ.కొరియా బెదిరిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐఏఈఏ ఈ మేరకు తన వార్షిక నివేదికలో పేర్కొంది. యాంగ్బియోన్లోని ప్రధాన అణు సముదా యంలో ఉన్న 5 మెగావాట్ల రియాక్టర్ను ఈ ఏడాది జూలై నుంచి పనిచేస్తున్నట్లు శాటిలైట్ చిత్రాలు, వివిధ వర్గాల నుంచి అందిన సమాచారం విశ్లేషించి ఈ మేరకు అంచనాకు వచ్చినట్లు తెలిపింది.ఇదే సముదాయంలో ఉన్న రేడియో కెమికల్ లేబొరేటరీ ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూలై వరకు పని చేసినట్లు సూచనలు కనిపించాయని పేర్కొంది. అణ్వా యుధాల తయారీలో వినియోగించే ప్లుటోనియం ఈ సముదాయంలో ఉత్పత్తవుతుంది. రియాక్టర్ల నుంచి తొలగించిన ఇంధన కడ్డీలను తిరిగి ప్రాసెసింగ్ చేయడం ద్వారా ఇక్కడ ప్లుటోనియంను వేరు చేస్తారు. 'ఉ.కొరియా అణు కార్యకలాపాలను తిరిగి కొనసాగించడం తీవ్రంగా ఆందోళన కలిగించే అంశం. 5 మెగావాట్ల రియాక్టర్తోపాటు రేడియో కెమికల్ లేబొరేటరీ తిరిగి పనిచేయించడం ఇబ్బందికరమైన విషయం'అని ఐఏఈఏ పేర్కొంది.

# కూన రవిపై ప్రివిలేజ్ కమిటీ ఆగ్రహం

అమరావతి ఆగష్టు 31 ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ కాకాని గోవర్దన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. కూన రవిన,అచ్చెన్నాయుడుల పై వచ్చిన పిర్యాదులమేరకు ప్రివిలేజ్ కమిటి సమావేశ మైంది. వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేనని అచ్చెన్నాయుడు సమాచారం అందించారు. తదుపరి సమావేశానికి వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు అచ్చెన్నాయుడుకు అవకాశం ఇచ్చింది. వచ్చే నెల 14వ తేదీన హాజరు కావాల్సిందిగా అచ్చెన్నాయుడుకు నోటీసులిస్తున్నట్లు ఛైర్మన్ కాకాని గోవర్దన్ రెడ్డి తెలిపారు. కూన రవిని వ్యక్తిగతంగా హాజరు కాకపోవడాన్ని ప్రివిలేజ్ కమిటీ తీవ్రంగా పరిగణించింది. కూన రవిది ధిక్కారంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ప్రివిలేజ్ కమిటీ ఆదేశాలను పాటించకుండా కూన రవి తీవ్ర నిర్లక్ష్యానికి పాల్పడ్డారని మండిపడింది. కూన రవిపై చర్యలు తీసుకునే అంశాన్ని ప్రివిలేజ్ కమిటీలో నిర్ణయం తీసుకోనాలని సభ ముందు ఉంచుతామని తెలిపింది.

# డోన్ పాతపేట జడ్పీ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

డోన్ ఆగష్టు 31డోన్ పాత పేట లోమంగళవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగులు చేరితే అనేక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుందని, అందుకే అందరికీ ఈ రోజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెల్త్ అసిస్టెంట్ సునీత, శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ ఆల్బెండజోల్ మాత్రలను అతి సులభంగా మింగవచ్చన్నారు.ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. మంచి ఆరోగ్యం అలవడుతుందన్నారు. విద్యార్థులందరికీ మాత్రలు అందజేయడం జరిగిందన్నారు

# నవరత్నాల పథకాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన మంత్రి

తిరుపతి, ఆగష్టు 31: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముందు చూపుతో కోవిడ్ థర్డ్ వేవ్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు చేపడుతున్నామని , చిత్తూరు జిల్లా ఇంచార్జి మంత్రి, ఐటీ పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా శాఖా మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాల్ నందు జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన జరుగగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ వాణిజ్య పన్నుల శాఖా మాత్యులు కె.నారాయణ స్వామి, రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి లతో కలసి జిల్లా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి గౌ.చిత్తూరు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడెప్ప, డా.ఎన్.గురుమూర్తి, గౌ. తిరుపతి , పీలేరు , చిత్తూరు, తంబళ్లపల్లి, సత్యవేడు , శ్రీకాళహస్తి , పూతలపట్టు, పలమనేరు, మదనపల్లి, శాసన సభ్యులు భూమన కరుణాకర రెడ్డి, చింతల రామచంద్రా రెడ్డి, అరణి శ్రీనివాసులు, పెద్ది రెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, ఆదిమూలం, బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఎం.ఎస్.బాబు, వెంకటే గౌడ్, నవాజ్ బాషా, గౌ. ఎం.ఎల్.సీ. లు యండవల్లి శ్రీనివాసులు రెడ్డి, రాజసింహులు , జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ లు ( రెవెన్యూ , అభివృద్ధి, హౌసింగ్ , సంక్షేమం) రాజా బాబు, వీ.వీర బ్రహ్మం , వెంకటేశ్వర, రాజశేఖర్ , తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ గిరీషా, మదనపల్లి సబ్ కలెక్టర్ జాహ్నవి, తిరుపతి, చిత్తూరు, ఆర్ డీ ఓ లు కనకనరసా రెడ్డి, రేణుక , మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా తొలుత నవరత్నాల పథకాలైన పెదలందరికీ ఇళ్ళు, 90 రోజుల్లో ఇంటి పట్టాలు, ఎ పి ఎస్ పి డి సీ ఎల్ , ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సచివాలయాలు వైద్యం, విద్య, ప్రాథమిక రంగాలు, గ్రామీణ నీటి సరఫరా, ఇరిగేషన్ శాఖల వారీగా మంత్రులు సమీక్ష నిర్వహించారు.

# మహిళలపై అఘాయిత్యాలు, అన్యాయాలను అరికట్టాలి

**బిజెపి మహిళా మోర్చా విభాగం**

నెల్లూరు సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను, అఘాయిత్యాలను అరికట్టాలని నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షులు రాజేశ్వరి దిశ పోలీస్ స్టేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మహిళలపై జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన బాధితులు విచారించి, అందుకు బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ ఇవ్వాల్సి ఉందన్నారు. మహిళలను అభ్యుదయ దిశగా పయనించే విధంగా దిశ చట్టం ఉపయోగకరంగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై రోజురోజుకీ పెరుగుతున్న బాధాకరమైన సంఘటనలు తగ్గాలంటే ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్ల నుంచే అవగాహన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు విజయశ్రీ గంట, కార్యదర్శి లక్ష్మీదేవి ,మరియు మాజ్దూర్ మోర్చా అధ్యక్షులు. సురేష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కడప డివిజన్ లో ఎల్ఐసి బీమా వారోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి. ....

**కడప డివిజన్ ఎల్ఐసి ప్రగతి నివేదిక ను విడుదల**

**క్లెయిముల పరిష్కారంలో జాతీయస్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన కడప డివిజన్**

కడప ఆగష్టు31కడపలో ఎల్ఐసి 98.6 2% క్లెయిములు చెల్లించి, ప్రపంచంలోనే నెంబర్ 1 సంస్థగా నిలబడితే, కడప డివిజన్ సర్వైవల్ బెనిఫిట్స్ చెల్లింపులో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. సెప్టెంబర్ 1 నుండి బీమా వారోత్సవాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఎల్ఐసి ప్రగతి నివేదిక ను ఆయన విడుదల చేశారు. ఎల్ఐసి 29 కోట్ల మంది పాలసీదారులకు సేవలు అందిస్తోందని అన్నారు. ఎల్ఐసి అందించే ఆన్ లైన్ సేవలకు ఇటీవల పాలసీదారుల నుండి బాగా ఆదరణ పెరిగిందని అన్నారు. దేశాభివృద్ధి కోసం ప్రభుత్వ సెక్యూరిటీలలో ఎల్ఐసి ఇప్పటిదాకా 27 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిందని అన్నారు. ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫండ్ ద్వారా విద్య, ఆరోగ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకోసం ఇప్పటిదాకా 589 ప్రాజెక్టులపై 145 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. కోవిడ్ సహాయ చర్యల కోసం ప్రధాని పీఎం కేర్స్ ఫండ్ కు ఒఎల 5 కోట్లు అందజేసిందని తెలిపారు. అన్నారు. దేశంలో బీమా మార్కెట్లో యల్ ఐ సి వాటా 75% అని తెలిపారు. 14 దేశాలకు తన కార్యకలాపాలను యల్ ఐ సి విస్తరించిందని తెలిపారు. ఎల్ఐసి కడప డివిజన్ 21 శాతం వృద్ధి రేటుతో ఫస్ట్ ఇయర్ రెన్యువల్ ప్రీమియం సేకరణలో దేశంలో రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. అకౌంట్స్, ఫిర్యాదుల పరిష్కారం సిబ్బందికి శిక్షణ, ఇన్స్పెక్షన్, ఆడిట్ ఇలా అనేక అంశాల్లో ఎల్ఐసి కడప డివిజన్ జాతీయ స్థాయిలో విజయాలు నమోదు చేస్తుందని అన్నారు. బీమా వారోత్సవాలను సెప్టెంబర్ 1న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ కడపలో ప్రారంభిస్తారని అన్నారు.

# సమాజ సంస్కరణలో ధార్మిక గురువుల పాత్ర

ఎమ్మిగనూరు ఆగస్టు 31, ( విభారె) ధార్మిక సత్సంగ వేదిక ఆధ్వర్యంలో సమాజ సంస్కరణలో ధార్మిక గురువుల పాత్ర అను అంశంపై విజయవాడలో రౌండ్ టేబుల్ సామావేశం జరిగింది.. ఈ సమావేశానికి అధ్యక్షులుగా జమాతే ఇస్లామి హింద రాష్ట్రఅధ్యక్షులు జనాబ్ మహమ్మద్ రఫిక్ సాహెబ్ అధ్యక్షత వహించారు... ఈ సమావేశానికి ధార్మిక గురువులతో పాటు ముఖ్య అతిథులుగా ఏ ఐ సి సి రాష్ట్రకార్యదర్శి, ఎఫ్ డి సి ఎ మెంబర్స్ మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెలబ్లెస్డ్ రాజు పాల్గొన్నారు.. ఈ సమావేశంలో డా. మల్లెలబ్లెస్డ్ రాజు రు మాట్లాడుతూశాంతి, సామరస్యం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, జాతీయ సమైక్యత అనేవి సమాజాన్ని సంస్కరించటంలో ఎంతో ముఖ్య పాత్ర పోసిస్తాయని, ఇందుకోసం ధార్మిక గురువుల పాత్ర ఎంతో ఉందని,తెలియ జేయటం జరిగింది.. ఈ సమావేశంలో ధార్మిక గురువులు మాట్లాడుతూ సేవా దృక్పథం కలిగిన డా మల్లెలబ్లెస్డ్ రాజు గారి లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఆయన సేవలు సమాజానికి అవసరమని, ఆయన లాంటి వ్యక్తులు సమజాసేవకు ముందుకు రావాలని మాట్లాడటం జరిగింది..

ఈ సమావేశానికి క్రిస్టియన్,హిందూ, ముస్లిం పెద్దలు శ్రీ శ్రీ శ్రీ అష్టాక్షరి జీయర్ స్వామి , దొడ్డ వెంకటేశ్వర రావు, శ్రీ యోగ గురూజీ , ఫాథర్ బాల , బిషప్ ఎ. జె. సి. శోబగన్ బాబు గారు, హర్ మోహిందర్ సింగ్ సహన్ , మౌలానా నజీర్ అహమ్మద్ ఉమరి సాహెబ్రు.మొదలగు వారు పాల్గొన్నారు... ఈ సమావేశాన్ని నిర్వహించిన వారు ధార్మిక సత్సంగ వేదిక కో ఆర్డినటర్ కె. ఎమ్.అబ్దుమ్ శుభన్ తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

## ప్రయాణికులకుతప్పిన ప్రమాదం

కర్నూలు ఆగస్టు 31, ( విభారె) కోడుమూరు మండలం లోని లద్దగిరి - వెల్దుర్తి గ్రామాల మధ్యలో ఏపీఎస్ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయింది ఎదురుగా ఏ వాహనాలు రాకపోవడంతో క్షణాల్లో తప్పిన ప్రమాదం మంగళవారం వెల్దుర్తి నుంచి కోడుమూరు కు వస్తున్న ఆర్టీసీ బస్సు లద్దగిరి సమీపంలో పెద్ద కాలువ వద్ద రాగానే స్టీరింగ్ అదుపు తప్పడంతో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి జాగ్రత్తగా పంట పొలాల్లో కి తిప్పి బస్సు లో అందరి ప్రయాణికుల ప్రాణాలు కాపాడారు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న వారు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు.

# టీ కాంగ్రెస్ నేతలు తర్జనభర్జన

హైదరాబాద్, ఆగస్టు 31, (న్యూస్ పల్స్)హుజూరాబాద్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక పై టీ కాంగ్రెస్ నేతలు తర్జనభర్జన పడుతున్నారు.ఇప్పటికే అభ్యర్థి ఎంపిక కు ఒక కమిటీ వేసిన పీసీసీ... ఇప్పుడు ఇద్దరు సభ్యులతో కూడిన మరో కమిటీ కి అభ్యర్థి ఎంపిక భాధ్యతను అప్పగించింది..మొత్తానికి హుజూరాబాద్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలో కొండంత రాగం తీసి ఏదో పాడినట్లు ఉంది కాంగ్రెస్ పరిస్థితి...మరోవైపు దళిత, గిరిజన సభల విషయం నూ కన్ఫ్యూజన్. గాంధీ భవన్ లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం హాట్ హాట్ గా సాగింది.. ఈ మిటింగ్ లో హుజూరాబాద్ ఉప ఎన్నిక అభ్యర్థి తో పాటు ,దలిత, గిరిజన ఆత్మ గౌరవ సభల పై చర్చ జరిగింది.సమావేశంలో ఎక్కువ సేపు హుజూరాబాద్ ఉప ఎన్నిక అభ్యర్థి పైనే చర్చ జరిగినప్పటికీ అభ్యర్థి విషయంలో క్లారిటీ రాకుండా నే సమావేశం ముగిసింది.. ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక భాధ్యతను ఇప్పటికే దామోదర రాజనర్సింహా కు అప్పగించినప్పటికీ ఓ క్లారిటీ రాకపోవడంతో ఈసారి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ,దామోదర రాజనర్సింహా లకు ఈ బాధ్యత అప్పగించారు.కరీంనగర్ జిల్లా పార్టీ సీనియర్ నేతలు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ ,జీవన్ రెడ్డి ల అభిప్రాయం తీసుకుని భట్టి ,దామోదర లు సెప్టెంబర్ 10లోపు అభ్యర్థుల నివేధికను ఇంఛార్జ్ ఠాగూర్ కు ఇవ్వాలని పార్టీ సీనియర్లు నిర్ణయించారు.. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో లోకల్ ,నాన్ లోకల్ అంశం తెరపైకి వచ్చినట్లు సమాచారం.. నాన్ లోకల్ క్యాండిడెట్ వద్దనుకుంటె కోండా సురేఖ పేరు పక్కకు పోయే అవకాశం ఉంది..పార్టీ స్థానిక నేతల అభిప్రాయం తీసుకున్నాకే హుజూరాబాద్ ఉప ఎన్నిక అభ్యర్థి ని కరారు చేయనున్నట్లు ఇంఛార్జ్ పార్టీ నేతలతో అన్నట్లు సమాచారం. ఆగస్ట్ 9 నుంచి సెప్టెంబర్ 17 వరకు దలిత గిరిజన సభలకు ప్లాన్ చేసింది కాంగ్రెస్.ఇప్పటికే ఇంద్రవెల్లి ,ర్యావిరాల లలో రెండు సభలు ,మూడు చింతలపల్లి లలో ఒక దీక్ష ను కూడా నిర్వహించారు కాంగ్రెస్ నేతలు.అయితే ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సభ చొప్పున 17 సభ్యలు నిర్వహించాలనుకున్నప్పటికీ పార్టీ నేతల సహకరించకపోవడంతో ఈ సభలు మరో రెండు నిర్వహించే అవకాశం ఉంది..అది కూడా సెప్టెంబర్ 17 న వరంగల్ సభ కరారైనప్పటికీ..మరో సభ ఎక్కడ నిర్వహించాలో తెలియని పరిస్థితి. గజ్వేల్ ,హుజూరాబాద్ లో సభ నిర్వహించాలని ప్లాన్ చేసారు.

# గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలకు పసుపు మంచిదా? అధ్యయనం ఏమి చెబుతుందో మీకు తెలుసా?



మొక్కల ఆధారిత ఉత్పత్తులు .షధంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటిలో, పసుపును పురాతన కాలం నుండి దాని ఔషధ గుణాలకు ఉపయోగిస్తున్నారు. పసుపులోని ప్రాధమిక కర్కుమినాయిడ్ కర్కుమిన్ కొత్త తల్లులతో సహా అన్ని వయసుల మరియు వైద్య పరిస్థితులకు అనేక ఆరోగ్య ప్రోత్సాహక ప్రయోజనాలను కలిగి ఉంది. తల్లి పోషణ ఒక ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఇది స్వల్ప మరియు దీర్ఘకాలిక సంతానం మరియు తల్లి ఆరోగ్యంతో ముడిపడి ఉంది. పసుపు, లేదా హల్ది, సాధారణంగా ఉపయోగించే వంట హెర్బ్, ఇది గర్భధారణ సమయంలో మరియు గర్భధారణ తర్వాత ఒక అద్భుత హెర్బ్ అని నిరూపించగలదు. ఈ వ్యాసంలో, గర్భిణీ మరియు తల్లి పాలిచ్చే మహిళలకు పసుపు యొక్క అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు. గర్భధారణ మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది గర్భధారణ మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది గర్భధారణ సమయంలో హార్మోన్లు, జీవక్రియ మరియు సైటోకిన్‌లలో మార్పులు ఇన్సులిన్ నిరోధకత అభివృద్ధికి దారితీస్తాయి. తల్లి మరియు బిడ్డలపై స్వల్ప మరియు దీర్ఘకాలిక ప్రభావాలతో గర్భధారణ మధుమేహాన్ని నియంత్రించడం. ఒక అధ్యయనం ప్రకారం, కర్కుమిన్ గ్లూకోజ్ స్థాయిని 100 ఎఱ / ఎఱ తగ్గిస్తుంది మరియు 20 వ రోజు నాటికి యాంటీఆక్సిడెంట్ ఒత్తిడిని మెరుగుపరుస్తుంది. ఇది గర్భిణీ స్త్రీలు మరియు పిండంపై సానుకూల ప్రభావాలను చూపుతుంది. గర్భధారణ సమయంలో అధిక రక్తపోటును తగ్గించడానికి ఇక్కడ కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి!గర్భధారణ సమయంలో అధిక రక్తపోటును తగ్గించడానికి ఇక్కడ కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి! ప్రీక్లాంప్సియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది ప్రీక్లాంప్సియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది తల్లి మరియు బిడ్డల యొక్క జీవక్రియ అవసరాలు మరియు అభివృద్ధి చెందుతున్న పిండానికి సరైన రక్త ప్రవాహాన్ని నిర్ధారించడానికి గర్భధారణ సమయంలో కొన్ని గుండె మార్పులు సంభవిస్తాయి. గర్భధారణ సమయంలో ప్రీక్లాంప్సియా లేదా అధిక రక్తపోటు తరచుగా 20 వారాల తర్వాత ప్రారంభమవుతుంది మరియు నిర్వహించకపోతే, సమస్యలు లేదా మరణానికి దారితీస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, ప్రీక్లాంప్సియాకు దోహదపడే సైటోకిన్‌లను తగ్గించడానికి 0.36 ఎఱ / ఎఱ కర్కుమిన్ సహాయపడుతుంది. : డయాబెటిక్ ఫూట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా డయాబెటిక్ ఫూట్ అంటే ఏమిటో తెలుసుకోండి, దీని కారణంగా పాదాలకు గాయం అవుతుందనే భయం ఉందా పిండం పెరుగుదల మరియు అభివృద్ధికి సహాయపడుతుంది పిండం పెరుగుదల మరియు అభివృద్ధికి సహాయపడుతుంది పిండం యొక్క పెరుగుదల మరియు అభివృద్ధిలో మంచి గర్భాశయ వాతావరణం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు ఇది తల్లి పోషకాహారలోపాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, గర్భధారణ రోజు నుండి 1.5-19.5 నుండి 100 మి.గ్రా కర్కుమిన్ బలమైన యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రతిస్పందనలను ప్రేరేపిస్తుంది. పిండం పుట్టిన బరువును మెరుగుపరుస్తుంది, మంట మరియు యాంటీఆక్సిడెంట్ నష్టాన్ని తగ్గిస్తుంది. తద్వారా జన్యు స్థాయిలో గణనీయమైన పిండం అభివృద్ధి చెందుతుంది. గర్భధారణ సమయంలో వంకాయను ఎప్పుడూ తినకూడదు ... ఎందుకో తెలుసా?గర్భధారణ సమయంలో వంకాయను ఎప్పుడూ తినకూడదు ... ఎందుకో తెలుసా? విషాన్ని తగ్గిస్తుంది విషాన్ని తగ్గిస్తుంది రసాయనాలు మరియు ధూమపానం, మాదకద్రవ్యాలు మరియు ఆల్కహాల్ వంటి సహజ విష కారకాలకు తల్లి బహిర్గతం విషాన్ని ప్రేరేపిస్తుంది మరియు పిండాన్ని ప్రభావితం చేస్తుంది. పసుపులో కర్కుమిన్ ఈ ఏజెంట్ల వల్ల కలిగే తల్లి మరియు పిండం విషాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లాస్టిక్ మరియు పాదరసం మరియు సీసం వంటి భారీ విష లోహాలలో లభించే బిస్ ఫినాల్-ఎ అనే రసాయనం వల్ల గర్భిణీ స్త్రీలలో విషాన్ని తగ్గించడానికి కర్కుమిన్ సహాయపడుతుంది. నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది హార్మోన్ల హెచ్చుతగ్గుల కారణంగా గర్భధారణ సమయంలో స్త్రీలు చిగురువాపు వచ్చే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా రెండవ మరియు ఎనిమిదవ నెలల మధ్య. పసుపు యొక్క యాంటీమైక్రోబయల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావం సంభవం తగ్గించడానికి మరియు చిగురువాపు, ఫలకం మరియు చిగురువాపు వంటి నోటి పరిస్థితులను నివారించడంలో సహాయపడుతుంది. పసుపు రూట్ లేదా పసుపు బెండు నుండి తయారైన కషాయాలను గర్భధారణ సమయంలో ఈ పరిస్థితికి చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

# సౌత్ సెన్సేషన్ కు బాలీవుడ్ పిలుపు



సౌత్ లో టాప్ సంగీత దర్శకుల్లో అనిరుథ్ రవిచందర్ ముందు వరుసలో ఉంటాడు అనడంలో సందేహం లేదు. చిన్న వయసులో టాప్ పొజిషన్ కు వెళ్లిన అనిరుథ్ రవిచంద్రన్ ఇప్పటికే తమిళం లో టాప్ సంగీత దర్శకుడిగా దూసుకు పోతు తెలుగు లో మెల్ల మెల్లగా స్టార్ హీరోల సినిమాలకు సంగీతాన్ని అందిస్తున్నాడు. తెలుగు లో మొదటి సినిమా పవన్ తో చేయగా అది నిరాశ పర్చింది. ఆ తర్వాత నాని రెండు సినిమా లకు సంగీతాన్ని అందించి సక్సెస్ అయ్యాడు. ప్రస్తుతం అనిరుథ్ చేతిలో రెండు మూడు పెద్ద తెలుగు సినిమాలు ఉన్నాయి అనేది మీడియా వర్గాల టాక్. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఒక తెలుగు సినిమాకు గాను ఇటీవల అనిరుథ్ ను ఎంపిక చేశారని వార్తలు వచ్చాయి.సౌత్ లో మోస్ట్ క్రేజీ అండ్ బిజీ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా దూసుకు పోతున్న సౌత్ సెన్సేషన్ అనిరుథ్ కు బాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. గతంలో కూడా పలు సినిమాలకు ఛాన్స్ వచ్చినా కూడా భారీ ప్రాజెక్ట్ తో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అనిరుథ్ వెయిట్ చేశాడు. ఎట్టకేలకు ఈయన బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ మూవీతో ఉత్తరాది ప్రేక్షకుల ముందుకు వెళ్లబోతున్నాడు. మొదటి సారి బాలీవుడ్ లో ఈయన చేయబోతున్న సినిమా సెన్సేషన్ అవ్వబోతుంది అంటూ టాక్ వినిపిస్తుంది.బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ మరియు తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ ల కాంబినేషన్ లో రూపొందబోతున్న సినిమాకు గాను అనిరుథ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందించబోతున్నాడు. అందుకు సంబంధించిన చర్చలు జరిగాయి అనేది తమిళ మీడియా వర్గాల్లో టాక్. ప్రస్తుతం షారుఖ్ చేస్తున్న సినిమా తర్వాత అట్లీ కుమార్ దర్శకత్వంలో సినిమాను చేసేందుకు గాను సిద్దం అవుతున్నాడు. వీరి కాంబో మూవీ లో లేడీ సూపర్ స్టార్ నయనతార నటించబోతున్నట్లుగా కూడా తెలుస్తోంది. నయనతార మరియు అట్లీ కుమార్ లు సౌత్ నుండి మొదటి సారి ఉత్తరాదికి వెళ్తున్న నేపథ్యంలో అక్కడి వారి నుండి ఎలాంటి స్పందన వస్తుంది అనేది చూడాలి.రికార్డు బ్రేకింగ్ వసూళ్లతో పాటు విభిన్నమైన సినిమాలను అందిస్తాడు అంటూ అట్లీ కుమార్ కు పేరు ఉంది. కనుక బాలీవుడ్ లో అట్లీతో పాటు నయన్ మరియు అనిరుథ్ లకు మంచి ఎంట్రీ దక్కుతుందని.. ముందు ముందు వీరు బాలీవుడ్ లో చక్రం తిప్పడం ఖాయం అన్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సౌత్ లో ఇంత బిజీగా ఉన్నా కూడా షారుఖ్ వంటి సూపర్ స్టార్ సినిమాకు ఛాన్స్ రావడం వల్ల మరో ఆలోచన లేకుండా సినిమాను కమిట్ అయ్యాడని తమిళ మీడియా సర్కిల్స్ లో టాక్ వినిపిస్తుంది.

# పాత స్నేహితుడు కపిల్ దేవ్ తో చిరు సెల్ఫీ

మెగాస్టార్ చిరంజీవి గత కొంతకాలంగా క్రీడారంగ సెలబ్రిటీలతోనూ మమేకమవుతున్న సంగతి తెలిసిందే. ఓ వైపు సినీరంగంలో అందరివాడిగా కొనసాగుతూ కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు చిరు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఇటీవల గొప్ప క్రీడా నైపుణ్యం ఉన్న ప్రముఖులు సత్కరిస్తూ జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ గా మారుతున్నారు.ఇంతకుముందు మెగాస్టార్ స్వయంగా టోక్యో ఒలింపిక్ పతక విజేత పీవీ సింధును ఘనంగా సత్కరించారు. ఈ సత్కారానికి పరిశ్రమ ప్రముఖులను ఆహ్వానించగా ఆ ఫోటోలు వీడియోలన్నీ వైరల్ అయ్యాయి. తాజాగా మరో లెజెండరీ క్రీడాకారుడిని మెగాస్టార్ కలుసుకుని ఆయనతో ఉన్నప్పటి సెల్ఫీలను షేర్ చేయగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారాయి.ఇంతకీ ఎవరా స్పెషల్ స్పోర్ట్స్ పర్సనాలిటీ? అంటే.. ప్రపంచ కప్ గెలిచిన మొదటి భారత క్రికెట్ జట్టు కెప్టెన్ కపిల్ దేవ్. హైదరాబాద్ పాతబస్తీలోని ఫలక్ నుమా ప్యాలెస్ లో కపిల్ దేవ్ తో మెగాస్టార్ సమావేశమయ్యారు. అతను కపిల్ దేవ్ తో తన సాధారణ సమావేశం అనంతరం కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ఇందులో చిరు-సురేఖ దంపతులతో పాటు పలువురు అతిథులు ఉన్నారు."చాలా కాలం తర్వాత నా పాత స్నేహితుడు కపిల్ దేవ్ ని కలవడం అద్భుతంగా ఉంది. అతను మన దేశానికి మొదటి వరల్డ్ కప్ ను అందించిన హర్యానా హరికేన్" అని వ్యాఖ్యను జోడించారు. చిరంజీవి - కపిల్ దేవ్ తో కొన్ని సెల్ఫీలను క్లిక్ చేసి వాటిని రిలీజ్ చేశారు. ఆ ఇద్దరూ ఎంతో అఫీషియల్ గా సూట్ లో కనిపిస్తున్నారు. లెజెండరీ క్రికెటర్ తో చిరు భేటీ వెనక కారణం ఏమై ఉంటుంది? అంటే ఇది కేవలం క్యాజువల్ మీటింగ్ మాత్రమే.60 ప్లస్ లో కెరీర్ పరుగులు..ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలోని 'ఆచార్య' విడుదలకు సిద్ధమవుతోంది. ఇటీవలే ఆచార్య షూటింగ్ పూర్తి చేసిన చిరు తదుపరి వరుసగా



సినిమాల టైటిల్స్ ని ఫిక్స్ చేసారు. ఆగస్టు 22న మెగాస్టార్ వరుసగా టైటిల్స్ ని ప్రకటించారు. ఇందులో గాడ్ ఫాదర్ - భోళా శంకర్ టైటిల్స్ అధికారికం అయ్యాయి. ఇప్పటికే లూసీఫర్ రీమేక్ 'గాడ్ ఫాదర్' షూటింగ్ లో చిరు జాయిన్ అయ్యారు. తమిళ దర్శకుడు మోహన్ రాజా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో చిరంజీవి చర్చి ఫాదర్ గా కనిపించనున్నారు. టైటిల్ పాత్రతో చిరంజీవి మెస్మరైజ్ చేస్తారని సమాచారం. అలాగే తమిళ సినిమా 'వేదాళం' రీమేక్ లోనూ చిరంజీవి నటించనున్నారు.

# బన్నీపై మనసు పారేసుకున్న ఆపిల్ బ్యూటీ

ముంబై బ్యూటీ హన్సిక 2007 లో అల్లు అర్జున్ -పూరి జగన్నాధ్ కాంబినేషన్ మూవీ 'దేశముదురు'తో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. నవనవలాడే ఆపిల్ అందంతో కుర్రాళ్ల గుండెల్ని గిల్లేసిన హన్సిక ఆ తర్వాత వేగంగా టాలీవుడ్ లో అగ్ర హీరోయిన్ గా ఎదిగేస్తుందని అనుకున్నారు. కానీ తాను అనుకున్నది ఒకటి.. అయినది ఇంకొకటి. కెరీర్ పరంగా టాలీవుడ్ కోలీవుడ్ లో వెనక్కి తిరిగి చూడనన్ని అవకాశాలు దక్కించుకున్నా కానీ స్టార్ డమ్ పరంగా మరో లెవల్ కి ఎదగడంలో తడబడింది ఈ బ్యూటీ.అయినా దేశముదురుతో ఎంట్రీ వల్లనే కనీసం ఆ స్థాయికి ఎదిగిందన్నది వాస్తవం. ఇంతకీ హన్సికకు దేశముదురు ఇంకా గుర్తుందా? అంటే... ఇటీవల ఇన్ స్టాగ్రామ్ లో తన అనుచరులతో చేసిన చిట్ చాట్ లో హన్సికను అల్లు అర్జున్ గురించి చెప్పమని ఒక అభిమాని అడిగాడు. "మధురమైన.. దయగల.. సరదా గల వాడు.. నా మొదటి సహనటుడు!" అని హన్సిక సమాధానమిచ్చింది. ఆపిల్ బ్యూటీ బన్నీని వర్ణించిన తీరుకు ఆ అభిమాని ఫిదా అయిపోయాడు. అల్లు అర్జున్ తన ఇన్ స్టా కథనాలను ఎంచుకుని హన్సికకు కృతజ్ఞతలు తెలిపాడు.. ధన్యవాదాలు స్వీటీ.. అంటూ ఉప్పొంగిపోయాడు. అయితే ఇప్పుడు హన్సిక ఉన్న స్టాటస్ లో తనకు బన్నీ లాంటి పెద్ద స్టార్ తో తెలుగులో కంబ్యాక్ అవసరం. మరి బన్నీ ఛాన్సిస్తున్నారా? అన్నది చూడాలి.ఇటీవల హన్సిక ఏమైపోయింది? చడీచప్పుడు లేనే లేదు? అసలు నటిస్తోందా లేదా? అంటూ కొందరు సందేహం వ్యక్తం



చేశారు. అయితే హన్సికకు కెరీర్ పరంగా డోఖా ఏం లేదు. చాలా చిన్న వయసులో బాలనటిగా పరిచయమై అటుపై కథానాయిక అయిన ఈ బ్యూటీ ఇటీవల కొంత ఔట్ డేటెడ్ అయ్యింది.అల్లు అర్జున్ సరసన దేశముదురులో నటించిన హన్సిక ఆ తర్వాత మంచు కాంపౌండ్ లో స్థిరపడి వరుస అవకాశాలు అందుకుంది. కానీ అవేవీ తన కెరీర్ కి పెద్ద స్థాయిలో కలిసి రాలేదు. ఆ క్రమంలోనే తమిళంలో అవకాశాలు అందుకుని అక్కడ స్థిరపడింది. రెండేళ్ల క్రితం శింబుతో ప్రేమాయణానికి బ్రేక్ పడిపోయాక కెరీర్ పరంగా ఎందుకనో స్లో అయ్యింది. కానీ ఇంతలోనే తిరిగి కెరీర్ ని ట్రాక్ లో వేయాలని గట్టి ప్లాన్ వేసింది.. కానీ ఛాన్సులైతే రాలేదు.ఇటీవల తెలుగులోనూ ఓ సినిమాకి కమిటైందన్న టాక్ ఇటీవల వినిపించింది. తమిళంలో మహా అనే థ్రిల్లర్ మూవీలో నటిస్తోంది. సిగరెట్ ఊదేసే మాతాజీ పాత్రలో హన్సిక మెరిపించనుంది. ఇది తన కెరీర్ 50వ చిత్రం. యు.ఆర్.జమీల్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో రిలీజ్ కానుంది. ఎట్సెటెరా ఎంటర్ టైన్ మెంట్ మహా ప్రొడక్షన్ బ్యానర్లో మాథి అజగన్ నిర్మించారు. ఈ చిత్రంలో హన్సిక మాజీ లవర్ కోలీవుడ్ స్టార్ శింబు ఓ ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. 2019 లో కొన్ని సన్నివేశాల కోసం ఈ జంట కలిసి నటించాక మహమ్మారీ వల్ల వాయిదా పడింది. ఇటీవల చిత్రీకరణ పూర్తి చేసారట. అలాగే హన్సిక ఇటీవల మజా ఆగయా! అంటూ పాప్ ఆల్బమ్ లో నటించింది. గురుచౌదరి ఈ సింగిల్ ని ఆలపించగా సారెగామా మ్యూజిక్ యూట్యూబ్ ఛానెల్ లో విడుదలై ఆకట్టుకుంది. హన్సిక నటించిన సినిమాలన్నీ ఒకటొకటిగా రిలీజ్ లకు రావాల్సి ఉంటుంది.

# ఆర్ఆర్ఆర్ బ్యూటీకి అవన్నీ తినిపించారు.. జాగ్రత్తే కదా?



ఊరు కాని ఊరు. రాష్ట్రం కాని రాష్ట్రం. ఆ మాటకు వస్తే దేశం కాని దేశం. గతం సంగతి పక్కన పెట్టి వర్తమానంలోకి వస్తే.. ఒక ఫారినర్ స్ట్రీట్ ఫుడ్ తినేందుకు ఆసక్తి చూపిస్తుందా? అంటే నో చెప్పేస్తారు. అసలే కరోనా కాలం.. ఓవైపు అమెరికాతో సహా పలు దేశాల్లో థర్డ్ వేవ్ ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేళ.. ఇప్పుడు సాహసాలు చేయటానికి చాలానే గుండె ధైర్యం కావాలి. చూస్తుంటే.. అలాంటివి తనకు టన్నుల కొద్దీ ఉన్నాయన్న భావన కలిగేలా ఆర్ఆర్ఆర్ బ్యూటీ హైదరాబాద్ వీధుల్లో పెద్ద సాహసమే చేసింది.జక్కన్న చెక్కుతున్న తాజా శిల్పం ఆర్ఆర్ఆర్. ఇందులో స్వాతంత్ర్యంకోసం ధైర్య సాహసాలతో పోరాడే కొమురం భీమ్ తో ప్రేమలో పడే బ్రిటిష్ వనిత పాత్రను ఆమె పోషిస్తున్నారు. ఆమె పేరు ఒలీవియా. తాజాగా షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చిన ఆమెకు.. ఇక్కడి పరిసరాలు.. చిరుతిండ్లు అన్ని కొత్తగా అనిపించటంతో..

తనకు సిటీ చూడాలని ఉందని అడగటంతో.. అందుకు కాస్ట్యూమ్ డిజైనర్ అనురెడ్డి ఆమెకు హైదరాబాద్ చూపించే బాధ్యతను తీసుకున్నారు.ఇందులో భాగంగా ఆదివారం వారు హైటెక్ సిటీ వద్దనున్న శిల్పారామానికి వెళ్లారు. అక్కడి అందాల్ని చూసి హ్యాపీగా ఫీలయ్యారు. అక్కడి గ్రామీణ వాతావరణం.. అక్కడి షాపింగ్ ఆమెను బాగా ఎంటర్ టైన్ చేసింది. అనంతరం వీధుల్లో చిరుతిళ్లు తిన్నారు. పనిలో పనిగా పానీపూరీ కూడా లాగించేసినట్లు.. ఒలీవియా పెట్టిన ట్వీట్ చెప్పేస్తోంది.కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు తిండిలో ప్రయోగాలు చేయటం మంచిదే. కానీ.. వెనుకా ముందు చూసుకోకుండా చేస్తే.. ఇబ్బందుల ప్రమాదం ఉంటుంది. తాజాగా పానీ పూరీ తినేసినట్లుగా ఒలీవియా చెప్పారు. అంతా బాగానే ఉంది కానీ.. తిప్పటం వరకు ఓకే.. విదేశీయులకు లోకల్ ఫుడ్ ను ఇప్పించారు సరే.. ఏదైనా తేడా రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారా? లేదా? అన్నదే అసలు ప్రశ్న. ఏ చిన్న తేడా వచ్చినా.. ఒకట్రెండు వారాలు దెబ్బపడే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తించి.. అందుకు తగ్గట్లు ప్రిపరేషన్ చేసుకుంటే మంచిదన్నది గుర్తిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**